శుభవార్త
ప్రారంభము తే. 10-6-66
బృందావనమిది అందరిది
(మద్రాసు)
నూతన శోభతో, అనువజ్ఞులైన మేనేజిమెంటుతో, ఆరోగ్యమే మాఆశయముగా, విశాలమైన గదులు, శుచి, రుచిగల భోజనముతో ప్రారంభించుటకు సంతోషించుచున్నాము.
ప్రొప్రయిటరు: తర్నాటి పెదపెంచయ్య చౌదరి,
హోటల్ బృందావన్ పాండి బజారు ప్రక్కన

VISALAANDHRA, VIJAYAWADA Phone 370 ఉదయం Regd No. H. 203

విశాలాంధ్ర

702303

సంపుటి 16, సంచిక 78] విజయవాడ 11-6-1966 శనివారం [6 పేజీలు 10 పై.

అశోకా శాండిల్ పుడ్
ఫేస్ - టాల్కం - ఆల్ పర్పస్ పౌడర్లు
ఉత్తమమైన మైసూరు చందనముతో తయారుచేయబడినవి. వీటిని ఉపయోగించిన, దినమంతయూ దేహమును చల్లగా నుంచి మేనిపై తాపం తెలియనివ్వదు. ముఖ్యముగా మొటిమలు, చెమట గుల్లలు ఎగైరా దర్మవ్యాధులను ఉపశమింపచేయును
విజయా కెమికల్స్
మద్రాస్ - 7

సోషలిస్టు నినాదాల మరుగున పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణం

ప్రస్తుత దేశార్థిక సంక్షోభానికి కారణమని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం వివరణ

గుత్త పెట్టుబడిదార్లకు ప్రభుత్వం యిస్తున్న సౌకర్యాలు యాదృచ్ఛికం కాదని ప్రకటన

హైదరాబాద్, జూన్ 10

సోషలిజం నినాదాల మాటున కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మిస్తున్నదని, సామ్రాజ్యవాదులపై ఆధారపడుతూ, వ్యవసాయదార్ల - నల్ల రైళ్ళను బ్రిటిష్‌లు కొనడానికి నిరాకరించుతున్నదని హైదరాబాదులో సమావేశమవుతున్న కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి ముందుంచిన, రాజకీయ నివేదికలో కేంద్ర కార్యదర్శి వర్గం స్పష్టంచేసింది.

కార్యదర్శివర్గం తరఫున ఈ నివేదికను శ్రీ యస్. వి. కృష్ణన్ రూపొందించారు.

అమెరికా సామ్రాజ్యవాదులకు, భారత గుత్తపెట్టుబడిదారీ వర్గాలకు, ఇతోధిక సౌకర్యాలు కల్పిస్తూ, జాతీయ ప్రయోజనాలను ప్రమాదం తెస్తున్నదని నివేదిక పేర్కొంటున్నది.

రూపాయివిలువ తగ్గింపు, అమెరికాతో కుమ్మక్కవుతున్న ఎరువుల వర్తకం, ఈ ఏడాది బడ్జెట్‌లో దేశీయ గుత్తపెట్టుబడిదార్లకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు ప్రభుత్వ దిగజారుడు విధానానికి ఉదాహరణంగా కార్యదర్శివర్గం పేర్కొన్నది.

ఈ ధోరణి కేవలం యాదృచ్ఛిక మయినది కాదని, నివేదిక స్పష్టం చేసింది. భారత దేశ ప్రణాళికల సంక్షోభ పరిణామే ఈ దుష్పరిణామం అని కార్యదర్శి వర్గం వివరించింది.

సామ్రాజ్యవాదులపై ఆధారపడుతూ, దైనందిన్యాన్ని ఎదుర్కొంటున్న బాధితులను వారిని విముక్తి చేయజూసినకొద్దీ నిరాకరిస్తూ, సోషలిస్టునినాదాలాడుచున్నకాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మించడానికి చేస్తున్న యత్నంయొక్క దుష్ఫలమిదని చెప్పింది.

వ్యవసాయాధార రంగాలలో ఉత్పత్తి పడిపోవటం, మూడవ ప్రణాళిక లక్ష్యాల సాధనలో ప్రభుత్వం విఫలురాలవటం, ప్రభుత్వ తప్పుడు విధానాల మూలంగా విదేశీ ద్రవ్యమారక సంక్షోభం ఏర్పడటం, గుత్తపెట్టుబడిదార్లకు పుష్కల సిద్ధివలన సామాన్యప్రజలపై అదనపుభారాన్ని మోపుతుందని తెలిపింది.

విభిన్న రాష్ట్రాలలో, ప్రాంతాలలో పాగిన సమ్మెపోరాటాలు, బంద్‌పుష్కలమైన ప్రజాఉద్యమాలు ప్రజావ్యతిరేక విధానాలపట్ల ప్రజలున్న అసంతృప్తికి చిహ్నాలనీ నివేదిక అన్నది. అయితే ఈఉద్యమాలకు ఒక జనరేషనతత్వం లేదని, అవి రాజకీయ స్థాయికి చేరలేవని కార్యదర్శివర్గం పేర్కొన్నది.

కాంగ్రెస్‌లోని వివిధ ధోరణులను గురించి నివేదిక ప్రస్తావించింది.

వామపక్ష ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేయటానికి కమ్యూనిస్టు పార్టీ యత్నించితే కొన్ని రాష్ట్రాలలో సంయుక్త కాంగ్రెస్‌ను వోడించడం సాధ్యమని కార్యదర్శివర్గం చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామిక ప్రభుత్వంకాదనీ, మైనారిటీ ఓటర్ల తోడ్పాటు ఇవి గద్దెకెక్కించిందని అన్నది.

రూపాయి చెక్కులను తిరస్కరిస్తున్న దౌత్య ఉద్యోగులు

మద్రాసు, జూన్ 9

రూపాయి విలువ తగ్గింపునకు పూర్వం స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ విదేశీ దౌత్య ఉద్యోగుల వద్దనుంచి కొన్న కారులకు రూపాయిలలో చెల్లిస్తుంటే వాటిని స్వీకరించడానికి విదేశీ దౌత్యోద్యోగులు నిరాకరిస్తున్నారు

రూపాయి విలువ తగ్గింపబడింది కనుక ఇప్పటి రూపాయి విలువ ప్రకారం తమకు అదనపు మొత్తాన్ని చెల్లించాలని వారు పట్టుబడుతున్నట్టు తెలుస్తున్నది.

దీనిపై ఎస్. టి. సి. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సలహాను అడిగింది.

కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ ఈసమస్యను ఎలా పరిష్కరిస్తుందో తెలియదు. బహుశా ఆశాఖ విదేశ దౌత్యోద్యోగులకు హెచ్చు మొత్తాన్ని కట్టబెట్టమని ఎస్.టి.సి.ని ఆదేశించవచ్చు.

రూపాయి విలువ తగ్గింపబడిన తరువాత మద్రాసులో దాలు, స్టర్లింగులో ధరలు, టొంబాక్కోట్టు గురించి విపరీతంగా పెరిగిపోతున్నాయి.

స్టర్లింగ్ కొటేషనూరకపు రేటు ప్రకారం అధికారికత్యాగం. 21 లక్షలు. అదే స్టర్లింగ్ మద్రాసులో రు. 40 లక్షల పలుకుతున్నది. అలాగే దాలు అధికారి మారకపు రేటు రు. 7 లక్షలు అదే దాలుపై ఇక్కడ రు 18 లక్షల పలుకుతున్నది.

రెట్టింపు పెరిగిన వంటనూనెల ధరలు

మద్రాసు, జూన్ 10

మద్రాసులో వేరుశనగ, నువ్వులు, కొబ్బరి మున్నగు నూనెల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి.

ప్రతి సంవత్సరంతో పోల్చుకుంటే, వీటి ధరలు 75 శాతం మొదలు 100 శాతం వరకు పెరిగాయి.

కిలో నువ్వులనూనె ధర 5 రూపాయలకు కిలో కొబ్బరినూనె ధర రు. 6-75 లకు పెరిగినవి. వేటుశనగ నూనెకూడా నువ్వుల నూనె ధర ప్రమాణానికి పెరిగింది.

అతి "ధైర్యంతో" వేసిన ముందడుగు!



ఆర్థికమంత్రి ఉవాచ: "రూపాయి విలువ తగ్గించినా మనకేమీ భయంలేదు: ద్రవ్యోల్బణాన్ని అదుపులో పెట్టడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాంగా!" — 'టైమ్స్ ఆఫ్ ఇండియా' సౌజన్యంతో

ప్రపంచ బ్యాంకుచే వ్యవసాయాభివృద్ధి పథకాల పరిశీలన

కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ శివరామన్ వివరణ

కాలికట్, జూన్ 10

దేశంలో వ్యవసాయోత్పత్తులను హెచ్చించేందుకు కేంద్ర ప్రభుత్వం తయారుచేసిన వివిధ పథకాలను ప్రపంచ బ్యాంకు పరిశీలిస్తుంది.

ఆహార వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ బి. శివరామన్ పత్రికా విలేకరులతో ఈ విషయం తెలుపుతూ, ఉత్తర ప్రదేశ్‌లోనూ, తంజావూరు డెల్టాలోనూ, కేరళలోని కుట్టనాడులోనూ వ్యవసాయాభివృద్ధికోసం తయారు చేయబడిన సాంద్ర వ్యవసాయ పథకం వీటిలో ఒకటి అన్నారు. ఈ పథకం క్రింద గొట్టపు బావులను, చాల లోతు గొట్టపు బావులనూ తవ్వడమూ, వాటిని గ్రామీణ విద్యుత్పథకాలతో జత పరచడమూ, తగిన ప్రమాణంలో ఎరువులూ, క్రిమి సంహారక మందులూ అందజేయడం మొదలయినవి వున్నాయని ఆయన చెప్పారు.

సాంద్ర వ్యవసాయ పథకానికి తుది రూపం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు అక్టోబరులో భారతదేశం వస్తున్నారన్నారు. ఉత్తరప్రదేశ్, తంజావూరులకు సంబంధించిన పథకాలకు ప్రాథమిక విధానాలను తయారుచేశారనీ, ఆ పథకాలకోసం అయా రాష్ట్రప్రభుత్వాలు నామమాత్రపు గ్రాంట్లను ఇవ్వాయనీ అన్నారు. కుట్టనాడు పథకానికి ఇప్పుడు వివరాలు తయారు చేస్తున్నారని శ్రీ శివరామన్ అన్నారు. ఈ మూడు పథకాలనూ నాలుగో ప్రణాళిక కాలంలో ప్రారంభిస్తారన్నారు.

ప్రపంచ బ్యాంకు సహాయంతో చేపట్ట పరిశ్రమను వృద్ధిపొందించే దిశనుకేంద్ర ప్రభుత్వం సమగ్రపథకాన్నొక దానిని చేపట్టదలచిందని ఆయన చెప్పారు. ఈ పథకం క్రింద పశ్చిమాన బొంబాయి నుంచి తూర్పున పరదీప్‌వరకుగల కోస్తా అంతా నిర్మహింపబడుతుందన్నారు.

ప్రపంచబ్యాంకు ప్రతినిధులు కొందరు దేశంలో పర్యటించి కొన్ని సూచనలు చేశారనీ, ఆ పథకం క్రింద వ్యవసాయదారులకు శిక్షణ నివ్వడం, నవీన నిర్మాణం, నవీన నిలువులకన్న లోతు నీటిలో చేపలపెంపకం శిక్షణ మొదలగునవి నిర్మహింపబడతాయనీ ఆయన అన్నారు. ఇంతవరకు భారతదేశం ఇటువంటిపథకాన్ని దేనినీ ఎత్తుకోలేదన్నారు.

చేపల పరిశ్రమాభివృద్ధికై స్వీకరణ కూడా తోడ్పడతానన్నదనీ, దానికై ప్రాథమిక పరిశీలనలు జరుగుతున్నాయనీ శ్రీ శివరామన్ చెప్పారు.

వియత్నాంలో అమెరికా వోటమి తథ్యం

సైగాన్‌లో 26 నెలలు వున్న అమెరికా మొదటి సైనికడివిజన్ కమాండర్ ప్రకటన

వాడిబీ (పెన్సిల్వేనియా), జూన్ 10

వియత్నాంలో అమెరికా ఓటమి పొందే అవకాశం వున్నదని, ఓటమి తప్పక పోవచ్చునని అమెరికా ప్రథమ సైనిక డివిజన్ కమాండర్ జనరల్ చెస్టర్ వి. బెర్గ్ చెప్పాడు.

వియత్నాంలో అమెరికా పరిస్థితిని గురించి విషాదపరంతంగా చిత్రించాలనే ఉద్దేశ్యం తన కేమాత్రం లేదని ఆయన అన్నారు.

వియత్నాంలో 26 మాసాలపాటు సైనిక బాధ్యతలను నిర్వహించి సైగాన్‌లో ఇటీవలే తమ డివిజన్ కేంద్ర కార్యాలయానికి వచ్చాడు.

పెన్సిల్వేనియా ఫెడరల్ కార్యనిర్వాహకవర్గం ముందు మాట్లాడుతూ 'అమెరికా ఓడిపోయే అవకాశాలున్నాయి ఓడిపోతుందని అనుకోవచ్చునేమో' అన్నాడు.

వియత్నాంకు సోషలిస్టు దేశాల ఇతోధిక సాయం

వియత్నాంకు సోవియట్ యూనియన్ ఇతర సోషలిస్టుదేశాలు ఇంకా ఇతోధికంగా సాయంచేస్తాయని ప్రెజిడెంట్ నేమ్ ప్రకటించాడు.

ఎక్కిరించబోయి వెల్లకిలపడ్డ అమెరికా పత్రిక

న్యూయార్క్, జూన్ 10

అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రీ 'ఛైనాకళ్ళ' లోపం గురించి ఎక్కిరించబోయి ప్రముఖ అమెరికా వార్తాపత్రిక వాషింగ్టన్ పోస్టు అభాసుపాలయ్యిన ఘటన నేడిక్కడ తెలియవచ్చింది.

బదాస ప్రధాన కార్యదర్శిగా రెండవ రిపా ఉథాంట్ ఉండడం తమ కిష్టమేనని చెప్పడానికి యిన్ని సంగతులు వారం హంఫ్రీ వచ్చాడు. ముఖ్యంగా సిస్టం చేయబడ్డిన ప్రసంగాన్ని తయారుచేసి, ఉథాంట్ పేరుమీదనికి సంబంధించిన పేరును హంఫ్రీ మరచిపోయాడు. తర్వాత బదాసలోని అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ అసలు విషయాన్ని చెప్పాడు.

ఈ సంగతిని గురించి వాషింగ్టన్ పోస్టు సంపాదకీయం వ్రాస్తూ బర్మా మాజీ ప్రధాని ఊ పేరును పేర్కొన్నది. తన సంపాదకీయానికి 'ఊపూపు తెలియని ఏమయం' అని శీర్షిక పెట్టింది.

తర్వాత తమ పొరపాటును గ్రహించిన సంపాదకుడు 'హంఫ్రీ ఛైనాకళ్ళ లోపం' అని శీర్షికను మార్చాడు.

సుకర్నోతో భుట్టో మంతనం

జకార్తా, జూన్ 10

నేడు ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ఫికర్ అలీఖాన్ భుట్టోతో అరగంట కాలం రహస్య సంభాషణలు జరిపారు.

ఇండోనేషియా విదేశాంగమంత్రి ఆదమ్ మాలిక్ సంభాషణలు జరుగుతున్న దాని పక్కగదిలో భుట్టో పరివారంతో తిష్టవేసి వున్నారు.

అటు తర్వాత సుకర్నో ప్రసంగిస్తూ, తమ రెండు దేశాలు అనుసరిస్తున్న విధానాలు సమాన రేఖలోనే సాగుతున్నాయన్నారు. దానికి వివరణ కోరగా పాకిస్తాను చైనాలోనూ, భారతదేశంతోనూ వ్యవహరిస్తున్న తీరును పురస్కరించాడు.

ఇండోనేషియా అధ్యక్షుని తమ దేశ పర్యటనకు ఆహ్వానించినా పాకిస్తాన్ అధ్యక్షుడు వ్రాసిన లేఖను భుట్టో తన కిచ్చారన్నాడు.

పరిస్థితులు అనుకూలించినప్పుడు వెడతానని అయన విలేకరులకు చెప్పాడు.

అధ్యక్షుడు సుకర్నో పత్రికా విలేకరులతో ప్రసంగిస్తున్నప్పుడు విదేశాంగమంత్రి మాలిక్ చాలా గంభీరంగా వుండిపోయాడనీ, విలేకరులు వివరాలు ప్రశ్నలడిగితే సరిగా సమాధానం చెప్పలేదనీ అన్నారు.

పాకిస్తాన్ - ఇండోనేషియన్ సంబంధాలను దృఢపరిచేటందుకు భుట్టో అధ్యక్షుని చర్చలు జరపడం కలుగుతున్నారని మాలిక్ చెప్పాడు.

ఇండోనేషియా, చైనాలమధ్య సంబంధాలు చెడిపోవడం గురించి భుట్టో ప్రస్తావించగా అంతే మాలిక్ అవేమీ లేవన్నారు.

పాకిస్తాన్ ఇండోనేషియాలు విదేశ వ్యవహారాలలో ఒకేమాదిరిగా వ్యవహరిస్తున్నాయనీ, దేశీయ వ్యవహారాలలో వాని తీరు వేరుగా వున్నదనీ ఆయన అన్నారు.

సీగ్రో పౌరహక్కుల యాత్రికుడు మెరిడిత్

వాళ్ళుల గాయాలనుంచి కోలుకుంటున్నట్లు వార్త

న్యూయార్క్, జూన్ 9

నీగ్రో పౌరహక్కుల యాత్రికుడు జేమ్స్ మెరిడిత్ తెల్లజాతివారి కాల్పులకు గాయపడి హాస్పిటలునుంచి నేడు న్యూయార్కులోని తన ఇంటికి చేరుకొన్నాడు.

మెరిడిత్ వయస్సు 33 సంవత్సరాలు. సోమవారంనాడు పౌరహక్కుల రక్షణ యాత్రలో అయన మిస్సిసిపీ రాష్ట్రంలో రోడ్డుమీద నడిచి మెమ్‌ఫిస్‌దాకా తెల్లజాతి దురహంకారులు పొంచిపుండి అయనపై కాల్పులు జరిపారు. గాయపడిన అయనను మెమ్‌ఫిస్ హాస్పిటలులో చేర్చారు. రక్తం నష్టంవలన జరా నీరసంగా వుంనని, మర్యాద మర్యాద తలతిరుగుతున్నదని అయన చెప్పాడు.

హనా-బెంగళూరు మెయిల్ ఆవిష్కరణ

కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయానికి నిరసనగా బెల్గాం వాలంటీర్ల చర్య

బెల్గాం, జూన్ 10

మైసూరు శాసనసభలో కాంగ్రెసు పక్షానికి చెందిన ఒక సభ్యుని నాయకత్వాన కొంతమంది వాలంటీర్లు బెల్గాం సమీపంలో హుబ్బళ్లి బెంగళూరు వెళుతున్న మెయిల్‌ను ఆపివేశారు.

రైలు పట్టాలపై వాలంటీర్లు బైఠాయించడంతో 45 నిమిషాలపాటు మెయిల్ నిలిచిపోయింది.

మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు వివాద పరిశీలనకు ఏకసభ్య కమిషన్ నియామక ప్రతిపాదనను నిరసనగా బెల్గాంజిల్లా కాంగ్రెసు కమిటీ తలపెట్టిన ఉద్యమంలో భాగంగా ఈ చర్య తలపెట్టారు.

పోలీసులు వాలంటీర్లను అరెస్టు చేసిన తర్వాత ట్రెయిన్ కదిలి వెళ్ళింది.

బైఠాయింపు చేసిన 150 మంది వాలంటీర్లను పోలీసులు అరెస్టుచేసి వేర్వేరు స్టేషనులకు పోయారు.

ఈ రోజు సత్యాగ్రహం జరిగినవారిలో 10 మంది కమ్యూనిస్టులు వున్నారు.

కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయాన్ని నిరసిస్తూ సత్యాగ్రహులు నినాదాలు చేశారు.

పంజాబ్ విభజనలోగా రాష్ట్రపతి పాలనకై అభ్యర్థన

హోంమంత్రి నందాతో పంజాబ్, హర్యానా ప్రతినాయకుల సంప్రదింపులు

న్యూఢిల్లీ, జూన్ 10

పంజాబ్, హర్యానా రాష్ట్రాలు ఏర్పడేవరకు పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన నెలకొల్పాలని హోంమంత్రి నందాను కలుసుకున్న ఉభయప్రాంతాల నాయకులు అభ్యర్థించినట్లు తెలుస్తోంది.

ఇప్పటున్న రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రాంతాలకు నష్టం కల్గించే నిర్ణయాలు చేస్తున్నదని హరియానా నాయకులు ఫిర్యాదు చేశారు

విద్యుత్‌శాఖకు చెందిన కొన్ని ఆస్తులను పంజాబ్ ప్రాంతానికి ప్రభుత్వం హర్యానా నుంచి తరలించుతున్నదని చెప్పారు.

పంజాబ్ మాజీ మంత్రి కర్తార్‌సింగ్ రాష్ట్రంలో అధ్యక్షపాలన నెలకొల్పాలని నందాను సూచించారు.

చండీఘడ్ ఉభయ రాష్ట్రాలకు రాజధానిగా వుండటంలో సందేహంలేదని నందా చెప్పాడు.

హోం మంత్రిని కలుసుకున్న పంజాబ్ ప్రాంత ప్రతినిధి వర్గంలో ముఖ్యమంత్రి రాంకిషన్, హోం మంత్రి దర్బారాసింగ్ తదితరులు వున్నారు.

సరిహద్దు నిర్ణాయక కమిషన్ సిఫారసుపై ప్రభుత్వ నిర్ణయానికి పంజాబ్ నాయకులు హర్షం ప్రకటించారు.

చండీఘడ్ విషయంలో కేంద్ర నిర్ణయం వెలువడితే ప్రజలు ప్రతిఘటించి తీరుతారని అన్నారు.

ఈ సూచనను తిరస్కరించ వలసిందిగా అయిన ఆంధ్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

వాయుంధరేసిన హరియానా నాయకులు చెప్పారు.

ఉద్యోగుల వాతావరణంలో 'రాష్ట్రాల పునర్విభజన జరగాలని నందా అన్నాడు.

ముఖ్యమంత్రుల ఎన్నిక సమస్య

కొత్తగా ఏర్పడే పంజాబ్, హర్యానా రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎన్నిక సమస్య జూన్ 13 న సమావేశమయ్యే పార్లమెంటరీ బోర్డులో చర్చకు వస్తుంది.

ఆంధ్రరాష్ట్ర శాసనసభలికి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల్ని నియామకం గురించి పరిశీలించడానికి పార్లమెంటరీబోర్డు సమావేశమవుతున్నది.

నందా ఈ రోజు జాయరామ్‌నాథ్‌ను కలుసుకొని, పంజాబ్, హర్యానా రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎన్నిక సమస్యనుగురించి సమాలోచనలు జరిపాడు.

ముఖ్యమంత్రుల ఎన్నిక విషయంలో అభిప్రాయసేకరణపద్ధతిని అవలంబించాలని హర్యానా నాయకులు ఈ రోజు నందాను కోరారు.

పంజాబ్ పునర్విభజనను సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లో నేడు ప్రవేశపెడుతుంది.

రెండు రాష్ట్రాలమధ్య ఆస్తుల పరస్పర విభజన జరుగుతుంది. విభజన భారీ గావటం లోపే వాటిని కేంద్ర హోంశాఖ అమోదానికి పంపుతాం.

నందా ఈరోజు రాష్ట్రపతిని కలుసుకొని పంజాబ్ విభజనకు తీసుకుంటున్న చర్యలను వివరించాడు.

ఆరోగ్య సెన్సు అమానుషం

శ్రీ వావిలాల ప్రకటన

హైదరాబాద్, జూన్ 10

ప్రభుత్వ ఆస్పత్రులలో చేరే రోగులపై 'ఆరోగ్యసెన్సు' విధించడం అమానుషమని, ఇండిపెండెంట్ శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడొక పత్రికా ప్రకటనలో ఖండించాడు.

సంక్షేమ రాజ్యమని చెప్పుకునే దేశంలో అటువంటి సెస్ విధించాలని కేంద్ర ఆరోగ్యశాఖ చేసిన సూచన అర్థం లేనదని అన్నాడు.

ఒకవేళ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను అమలు జరపదలిస్తే ప్రజలు ప్రతిఘటించి తీరుతారని అన్నాడు.

ఈ సూచనను తిరస్కరించ వలసిందిగా అయిన ఆంధ్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాడు.

భారతదేశంవద్ద అణు విచ్ఛేదన సామగ్రి

పాకిస్తాన్ ఆరోపణ

రావల్పిండి, జూన్ 10

కెనడా ఇచ్చిన అణుశక్తియంత్రం నుంచి భారతదేశం అణుబాంబు తయారుచేయడానికి కావలసినంత అణు విచ్ఛేదన సామగ్రిని సేకరించిందని పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి అబ్దుల్ అవ్వల్ ఖయ్యూమ్ నేడు పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ, భారతదేశం అణ్వస్త్రాలను తయారుచేస్తే ఆసియా - ఆసియా ఖండాలలో తీవ్ర పరిణామాలు కలుగుతాయన్నారు.

దాని వలన పాకిస్తాను భద్రతకు వచ్చే ప్రమాదాన్ని గురించి పాకిస్తాను జాగ్రత్తగా పరిశీలిస్తున్నదన్నాడు.

కెనడా ఇచ్చిన అణుశక్తియంత్రం కరాచీ సమీపంలో నిర్మిస్తున్నారనీ, పాకిస్తాను కూడా 1970 నాటికి అణు విచ్ఛేదన పదార్థాలను ఉత్పత్తి చేసుకుంటున్నాడు.

తమ తదితర రియాక్టర్లను కెనడా పరిశీలనలోవుంచడానికి భారత పాకిస్తానులు రెండూ అంగీకరించాలి.

ఢాకా - చిట్టగాంగ్ మెయిల్ ప్రమాదం

పట్టాలుతప్పి గోతిలో పడిపోయింది

ఢాకా, జూన్ 10

ఢాకా-చిట్టగాంగ్ మెయిలు ఇవ్వాడకు 80 మైళ్ళు దూరాన నేడు పట్టాలుతప్పి ఒక గోతిలో పడిపోయింది. ఆ ప్రమాదంలో సుమారు మరణించడమూ, సుమారు రెండు మంది గాయపడడమూ జరిగినట్లు అధికార వార్తలు తెలుపుతున్నాయి.

ఎనిమిది మంది మరణించినట్లూ సూచనగా గాయపడినట్లూ అనధికార వార్తలు.

ఒక వంతెన సమీపంలో ఇంజను పట్టాలుతప్పి అయిపోయింది గోతిలోకి లాగివేసింది.

సోషలిస్టుదేశాలతో వాణిజ్యానికి వెన్నుపోటు తలపెట్టారా?

"రూకవిలువ తగ్గింపు" ముసుగులో సాగేతంతుపై

గుంటూరు పొగాకు వ్యాపారులవిమర్శ

[విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి]

గుంటూరు, జూన్ 10

సోషలిస్టు దేశాలతో బహుముఖంగా వృద్ధిచెందుతున్న భారతదేశ విదేశ వాణిజ్యాన్ని దెబ్బతీయడానికి రూపాయి విలువ తగ్గింపు ఒక సాధనంగా వినియోగపడుతున్నదని ఇక్కడ పొగాకు వాణిజ్యవర్గాలవారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

పనినాడెయిను గుర్తించి, గౌరవించి రూపాయిధాతలో వాణిజ్యం నెరపుకొనడానికి సమ్మతించిన సోషలిస్టు దేశాలకు జరిగే ఎగుమతులు రూపాయి విలువ తగ్గింపు ఎలా వర్తిస్తుందో ఇంతవరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వివరించక పోవడం ఇక్కడి వ్యాపారవర్గాలకు అర్థంకావటం లేదు. ఆందోళనను కల్గిస్తున్నది. ఈ మౌనం మేలు చెయ్యక్రిద వాగిపుచ్చుతుందని అనుమానించాల్సి వస్తున్నదని ఆ వర్గాలవారు అంటున్నారు.

దాలరు, స్టర్లింగులకు రూపాయి కొత్త మారకం రేటు ఎలా వర్తిస్తుందో ఎవరంగా ప్రకటించిన కేంద్ర ఆర్థిక మంత్రి రామజోయిస్ కొత్తమారకం రేటు ఏమిటో పేర్కొనకపోవడం విచిత్రంగా వున్నది.

సోషలిస్టు దేశాలతో భారతదేశం వాణిజ్య సంబంధాలను పెంచుకోవడంలో ప్రమాదాలు గర్భితమై వున్నాయని ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి వర్గం బెర్ మిషన్ నివేదికలో ప్రస్తావించిన అంశాన్ని ఈ సందర్భంలో ఇక్కడి రాజకీయ పరిశీలకులు ఉదాహరిస్తున్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పొగాకు ఎగుమతులపై కిలోకు 75 పైసలు సుంకం దాన్నున విధించింది.

ఆంధ్రదేశం నుంచి మధ్యరకం, తక్కువరకం పొగాకు ప్రధానంగా సోషలిస్టు దేశాలకు ఎగుమతి అవుతున్నది. కిలో 5 రూపాయల నిలువచేసే మంచిరకం పొగాకు పైన, కిలో 85 పైసలు ఎగుమతి తక్కువ రకం పొగాకుపైన ఒకేరకంగా కిలోకు 75 పైసలు దాన్నున సుంకం విధించడంలోని అంతర్యం కూడా సోషలిస్టు దేశాలతో వాణిజ్యాన్ని దెబ్బతీయడంగానే కన్పిస్తున్నదని ఆ వర్గాల వారు పేర్కొన్నారు.

సోవియట్ తదితర సోషలిస్టుదేశాలు మన పొగాకు మార్కెట్టులో ప్రవేశించి, తక్కువ రకం, మధ్యరకం పొగాకు కొనుగోలు చేయడంవల్లనే, 1964లో మనపొగాకు పరిశ్రమ సంక్షోభంలో పడకుండా గట్టెక్కగల్గిన విషయం ఈ సందర్భంలో గమనార్హం.

సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాలు దక్షిణ దేశం నుంచి ఎక్కువగా ఎగుమతి అవుతున్న తోళ్ళపై పరిశీలన సంకం. కిలో టీపై 2.25 పైసలు సుంకం విధించాయి.

ఆంధ్రదేశం నుంచి సాలీనా సుమారు అరు కోట్ల మొదలు 8 కోట్ల రూపాయల పొగాకు మరియు సోషలిస్టు దేశాలకు ఎగుమతి అవుతున్నది.

ఆంధ్ర నుంచి ఆయుధం కేరళ నుంచి టీ, కాఫీ, మిరియాలు, కొబ్బరి పీచు, నరుటులూ, ఎండుకొబ్బరి, తదితర సరుకులుకూడా పెద్దఎత్తున సోషలిస్టు దేశాలకు ఎగుమతి

(మిగతా 5 వ పేజీలో)

విశాలాంధ్ర

అయూబ్ నిరంకుశ పాలనపై తూర్పు పాక్ ప్రజల పోరాటం

అమెరికా యుద్ధోన్మాదుల సైనిక సహాయంతోను, చైనా దురహంకారుల అవకాశవాద మద్దతుతోను భారత దేశంపై మత ద్వేషాన్ని, యుద్ధోన్మాదాన్ని రెచ్చగొడుతూ అయూబ్ ఖాన్ నిరంకుశ ప్రభుత్వం తనదేశ ప్రజలను ఎంతో కాలం సంతృప్తి పరచడం సాధ్యంకాదు. కాశ్మీర్‌ను కబళించే ఆశచూపి వారిని చిరకాలం జోకొట్టడం అంతకంటే సాధ్యంకాదు.

పాక్ ప్రజలకు తిండి, బట్ట, వసతి కల్గించే సమస్యను, కనీస మానవ హక్కులు లభింపజేసే సమస్యను పరిష్కరించనైనా పరిష్కరించాలి. లేదా వారి ప్రజాస్వామిక కోర్కెలను అణచి రక్తపాతంతోనైనా ముంచాలి.

ఇప్పుడు అయూబ్ నిరంకుశ ప్రభుత్వం పాకిస్తాన్‌లో ఈరెండవ ప్రత్యామ్నాయన్నే అవలంబించుతున్నది. అందుకు ఇటీవల తూర్పు పాకిస్తాన్ ప్రజలు అవామీలీగ్ యిచ్చిన పిలుపునందుకొని జరిపిన బంద్ ఉద్యమం, కార్మికుల రాష్ట్ర వ్యాపిత సమ్మె దీనిని అణచివేయడానికి పాక్ పోలీసులు ఢాకాలోను నారాయణగంజ్‌లోను 15 మందిని కాల్చి చంపిన ఉదంతం ప్రబల తార్కాణం.

తూర్పు పాకిస్తాన్‌కు సర్వసత్తాక ప్రతిపత్తిగా వాలసీ, స్వతంత్ర బెంగాల్ ఏర్పడాలనీ నినాదాలుచేస్తూ ఢాకాలో వేలాది కార్మికులుసార్వత్రిక సమ్మెచేశారు. సమ్మెదార్లనుఅణచడానికిప్రభుత్వం జరిపిన కాల్పులకుప్రతీకారచర్యగా ప్రదర్శకులు పోలీసులపై తిరగబడ్డారు. రైలు పట్టాలను ధ్వంసం చేశారు. ఢాకా నగరమంతటా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అల్లర్లు చెలరేగాయి. విద్యార్థులు తమ తరగతులను బహిష్కరించారు. విద్యార్థి ప్రదర్శకులు పోలీసు శకటాలను కూడా తగుల బెట్టారు.

అదే విధంగా తాజ్‌గంజ్‌లో 20 వేల మంది కార్మికులు సమ్మె చేశారు. పోలీసులపై తిరగబడ్డారు నారాయణగంజ్‌లో పోలీసు స్టేషన్‌పై ప్రజలు సాయుధదాడి చేశారు. చిట్టగాంగ్ రేవును ప్రదర్శకులు ధ్వంసం చేశారు. కుష్తియా ఖుల్నా దౌలత్‌పూర్, మైమెన్‌సింగ్, బారిసాల్‌లోకూడా తీవ్ర ప్రదర్శనలు జరిగాయి. తూర్పు పాకిస్తాన్ బంద్ ఉద్యమం అయూబ్‌పాలనపై పెద్ద ఒక ప్రజా వెల్లువగా పరిణమించింది. ప్రభుత్వ నిర్బంధకాండకు నిరసనగా పాకిస్తాన్ జాతీయ శాసనసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

పాకిస్తాన్ నుండి తూర్పు పాకిస్తాన్ ప్రజలు విడిపోవాలని కోరడానికి కారణంఏమిటి? తూర్పు పాకిస్తాన్ ప్రజలభాష, సంస్కృతి చరిత్ర వేరుగా ఉండడమేకాదు; పాక్ కేంద్ర ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌పట్ల అసమానత్వంపై ఖరిని పక్షపాతదృష్టిని చూపుతూండడమే కాదు. వీటితోబాటు ప్రజల అసంతృప్తి వెల్లువకు మూలకారణాలు వేరే ఉన్నాయి.

పాకిస్తాన్ ప్రజల జీవిత సమస్యలు, నానాటికీ విషమించుతున్నాయి, వారిభూమిసమస్య. భుక్తి సమస్య, వసతి, ఉద్యోగ సమస్యలను అయూబ్ నిరంకుశ ప్రభుత్వం పరిష్కరించలేక పోతున్నది. పాకిస్తాన్ ప్రజలు కనీస పౌర హక్కులు లేకుండా, కుయోజన పోటింగు పై ప్రజలెన్నుకొన్న జాతీయ ప్రభుత్వంలేకుండా, ఆర్థిక, సాంఘిక సంస్కరణలు లేకుండా, భూస్వామ్య ధనాఢ్య వర్గాల దోపిడీక్రింద దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు.

భారతదేశంలో వలెనే పాకిస్తాన్‌లో తీవ్ర ఆహార సంక్షోభం కొనసాగుతోంది. ఆస్ట్రేలియా, కెనడా, అమెరికాలనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసిన దుస్థితిలో ఉంది. అధిక ధరలతో పాక్ ప్రజలుసతమత మవుతున్నారు.

అన్ని ప్రాంతాల్లో రేషనింగ్ ప్రవేశపెట్టాలనీ, బియ్యం ధర నిర్ణయించాలనీ, ధాన్యంలెవీ రద్దు చేయాలనీ పాకిస్తాన్ అంతటా ఆందోళన చెలరేగుతోంది. తూర్పు పాకిస్తాన్‌లో ఈ ఆందోళన మరింత తీవ్రంగా సాగుతోంది. ప్రతి పక్షాలన్నీ జాతీయ ప్రజాస్వామ్య సంఘటనగా ఏర్పడి ఆహార సమస్యాపరిష్కారానికి అఖిల పక్ష ఆహార కమిటీని ఏర్పరచాలని తీర్మానించారు. తూర్పు పాకిస్తాన్ ప్రజలలోఆహార ధరల సమస్యపై మరింత ఎక్కువ ఆందోళన ప్రబలడానికి మరోకారణం కూడా ఉంది.

విదేశాలనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనేవారు, ధాన్యం టోకు వర్తకులు ఎక్కువమంది పశ్చిమ పాకిస్తానీయులే. పాకిస్తాన్ ప్రభుత్వంలో ఎక్కువ పలుకుబడి కల్గిన ఈ పశ్చిమ పాకిస్తాన్ దిగుమతిదార్లు, టోకు వ్యాపారస్తుల కనుగుణ్యంగా అయూబ్ ప్రభుత్వం ధరల విధానాన్ని నిర్ణయించుతూంది.

పాకిస్తాన్ ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌లో ఆహారోత్పత్తి పథకాలకు తగు ధనాన్ని కేటాయించకుండా నీటి పారుదల, వ్యవసాయాభివృద్ధులకు కేటాయించిన దానిలో నూటికి 80 వంతులు పశ్చిమ పాకిస్తాన్‌లోనే ఖర్చు చేయడం జరుగుతున్నది.

ఉద్యోగావకాశాలలో కూడా పాక్ కేంద్ర ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌ను అన్యాయంచేస్తున్నది. తూర్పు పాక్ ప్రజలలో తీవ్ర అసంతృప్తి చెలరేగడానికి, చిపరకు తిరుగుబాటు రూపం ధరించడానికి దారితీసిన పరిస్థితులివి.

దీనికి తోడు పాకిస్తాన్‌లో పౌర సత్వ హక్కులకోసం నానాటికి ఆందోళనతీవ్రతరమౌతున్నది. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ పట్టరీత్యా గ్యారంటీచేయాలనీ రాజ్యాంగ చట్టాన్ని ప్రజాస్వామిక పద్ధతులలో తిరిగి రూపొందించాలనీ పాకిస్తాన్ అంతటా ప్రతిపక్షాలు, న్యాయవాద సంఘాలు, ఇతర సంస్థలు ఆందోళన చేస్తున్నాయి.

పాకిస్తాన్‌లో రోజురోజుకు విజృంభించుతున్న ఈ ప్రజాందోళనను ప్రక్కదోవలు పట్టించడానికే భుట్టో, అయూబ్‌ఖాన్‌లు రాష్ట్రపతి సరళికి విరుద్ధంగా తిరిగి భారతదేశాన్ని పెనుభూతంగా చిత్రిస్తూ పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొట్టడం, యుద్ధప్రలాపాలను హెచ్చించడం జరుగుతున్నది.

అయినప్పటికీ పాకిస్తాన్ ప్రజలను ఎంతకాలమో అయూబ్ నిరంకుశ ప్రభుత్వం ఈ విధంగా మోసగించలేదు. వారి ప్రజాస్వామికోద్యమాన్ని తుపాకులతో అణచి పెట్టలేదు. పాకిస్తాన్ ప్రజలు చైతన్యవంతులై తమ న్యాయమైన కోర్కెలను సాధించుకొనేరోజు త్వరలో రాకపోదు.

సామ్రాజ్యవాదులకు లొంగుబాటు

రూపాయి విలువ తగ్గింపుపై ఎ. ఐ. టి, యు. సి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 8

రూపాయి విలువ తగ్గింపువల్ల రాజకీయ, ఆర్థిక రంగాలలో తీవ్రమైన పరిణామాలు యేర్పడగలవని అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వాఖ్యానించింది.

ఎ. ఐ. టి. యు. సి. నేడొక ప్రకటన యిస్తూ రూపాయి విలువ తగ్గిస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయం ప్రకటిత విధానాలనుండి తిరోగమించడమే కాదుండా, స్వదేశంలోనూ విదేశాలలో సామ్రాజ్యవాదుల, గుత్తపెట్టుబడిదారుల ఆర్థిక, రాజకీయ ఒత్తిడులకు లొంటుబాటుచూపే ప్రమాదకరమైన పైఖరిని ప్రతిబింబిస్తున్నదని తెలిపింది,

రూపాయి విలువ తగ్గింపువల్ల యేర్పడే ప్రమాదకరమైన ఫలితాలు సామాన్య మానవుని, దైనందిన జీవితంపై అప్పుడే పడుతున్నాయి. ధరలు పెరగవని అర్థికమంత్రి యెన్ని జోస్యాలు చెప్పినా గత 48 గంటలలోనే అన్నివస్తువుల ధరలూ పెరిగిపోయాయి, సామాన్యమానవుణ్ణిపోషకునిగనిడడం, స్వదేశంలోనూ, విదేశాలలోవున్న పెట్టుబడుదారులు బలపడ్డం. ఈ చర్యవల్ల ఉధృతంఅవుతుంది. భారత ప్రజలు కోరుతుంటున్న అభివృద్ధి యిదికాదు. ఈ ప్రమాదమైన పైఖరిని తిప్పికొట్టడానికి ప్రజాతంత్ర జన బాహుళ్యంలో కార్మికులు సంఘటితంగా పని చేయాలి అని యీ ప్రకటనలో తెలియజేయబడింది.

భారతీయ నౌకా కార్మికుల జాతీయ సంస్థ డిమాండ్

కలకత్తా, జూన్ 8

రూపాయి విలువ తగ్గింపు కారణంగా విదేశాలకు వెళ్ళే నౌకా కార్మికులు దెబ్బ తింటున్న పరిస్థితి నివారణకు తగినంత పేతనం యివ్వాలని భారత నౌకా కార్మిక జాతీయ సంస్థ డిమాండ్ చేసింది.

పి. సి. సేన్ జోస్యం

రూపాయి విలువ తగ్గింపు కారణంగా, ఆహార ధాన్యాలు, డీసెల్, కిరోసిన్‌లాంటి అత్యవసర వస్తువుల ధరలు పెరగవని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు కలకత్తా రేడియో కేంద్రంలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రధానమంత్రి ఆహ్వానానికి ఎ. కె. గోపాలన్ తిరస్కృతి

తెనాలి, జూన్ 7

రూపాయి విలువ తగ్గింపుపై చర్చకు రావలసిందని ప్రధానమంత్రి పంపిన ఆహ్వానాన్ని లోక్‌సభలో మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ తిరస్కరిస్తూ తంతి పంపారు.

శ్రీ గోపాలన్ ఇక్కడ జరుగుతున్న మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పాలిట్ బ్యూరో సమావేశంలో పాల్గొనడానికి వచ్చారు.

ఆనంద సంబియార్ ప్రకటన

తంజావూరు, జూన్ 8

పార్లమెంటు వాయిదాపడిన తర్వాత, రూపాయివిలువ తగ్గించేవిలేదంటూనే తీసుకున్న నిర్ణయం భారతీయ ఆర్థిక వ్యవస్థపై తీవ్రని విఘాతం కలిగిందని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆనంద సంబియార్ విమర్శించారు.

పంజాబ్ సరిహద్దు సంఘం

1961 జనాభాలెక్కలప్రాతిపదికపై విభజన పంజాబీలకు అన్యాయం

ప్రభుత్వానికి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ హెచ్చరిక

చండీఘర్, జూన్ 10

పంజాబీసుబా, హరియానా ప్రాంత రాష్ట్రాలసరిహద్దు నిర్ణాయక సంఘనిపార్సులు అమలుపరచబడితే పంజాబ్‌లో పూర్తిగా అసంతృప్తి పెల్లుబుకుతుంది. ఈ సమస్య యింకా చిక్కుగా తయారవుతుంది. అందువల్ల పంజాబ్ ప్రజలకు కష్టం గలిగించే యీ నిపార్సులను, భాషాధిపత్యం. తహసీల్ గాక గ్రామాన్ని యూనిట్టుగా తీసుకోడం, 1961 తప్పుడు జనాభా లెక్కలను విస్మరించడం లాంటి సూత్రాలను అమలుపర్తించి సరిహద్దులను పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నేడు ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

పంజాబీ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ తరఫున రాష్ట్ర సమితి కార్యదర్శి శ్రీ అవతార్‌సింగ్ మల్‌హోత్రా నేడొక ప్రకటన చేస్తూ తెలియచేశారు.

ఆ ప్రకటనలో యిలా వుంది :

పంజాబీసుబా, హరియానా ప్రాంతరాష్ట్రాల సరిహద్దు నిర్ణాయక సంఘ నిపార్సులు, వాటి పట్ల కేంద్ర ప్రభుత్వ నాయకుల పైఖరులు, ఒక చేతితో యిచ్చిన వాగ్దానాలను యింకొక చేతితో హరించేవిగా వున్నాయి.

సరిహద్దు సంఘ నిపార్సులు అమలు పరచబడితే, ప్రభుత్వం వాగ్దానం చేసిన, ప్రజలు భావించిన పంజాబీసుబా ఏర్పడుటకు అవకాశంలేదు. పంజాబీసుబా తలా తోకా లేని మొండెంగా వుంటుంది.

1961 జనాభా లెక్కలు చాలా తారుమారుగా తయారు చేయబడినాయి. జనాభా లెక్కలు తయారుచేసిననాడే యిలా జరుగుతుందని వూహించారు. ఆ లెక్కల ప్రాతిపదికపైనే యీ సరిహద్దు నిర్ణయం జరిగింది.

1961 జనాభా లెక్కల ప్రకారమే సరిహద్దు నిర్ణయించామని వాదించినా యింకొన్ని వాస్తవమైన విషయాలను మరచిపోవడం జరిగింది.

1961 జనాభా లెక్కల ప్రకారం హిందీ భాష మాట్లాడే ప్రాంతాన్ని పంజాబ్‌నుండి హరియానా ప్రాంతానికి కట్టబెట్టాలనీ, కొండ ప్రాంతమన్న పాపటో కొంత ప్రాంతాన్ని హిమాచల్‌ప్రదేశ్‌కు కట్టబెట్టాలని సరిహద్దు సంఘం నివేదికను తయారు చేసినట్లు తన పడుతున్నది.

ఇందువల్ల వాస్తవంగా పంజాబీ భాష మాట్లాడే రాష్ట్రం యేర్పడదు. ఈ కత్తిరింపుల వల్ల మిగిలిన ప్రాంతమే పంజాబీ సుబాగా ఏర్పడుతుంది. పంజాబీలకు అన్యాయం చేసే యీ నిర్ణయాలను పంజాబీ ప్రజలు అంగీకరించరు. ఈ నిర్ణయం ఫలితంగా భాషా సూత్రాలను ఉల్లంఘించడం జరుగుతున్నది.

పంజాబీభాష మాట్లాడే అనేక ప్రాంతాలను వేరుపరచడం జరుగుతున్నది. ఉదాహరణకు ఖంగార్ కరారా, తహసీల్, యూనతహసీల్ నగం, నెవాయ్, ఫర్‌దాద్, కోహాన్, అంబాలా, మొదలైన వాటిలో పంజాబీభాష మాట్లాడే ప్రాంతాలు విడిచి వేయవలసి వస్తుంది.

చండీఘర్ విషయంలో గూడా చాలా అన్యాయం జరిగింది. చండీఘర్ చుట్టూ పంజాబీ భాషమాట్లాడే ప్రాంతాలున్నాయి. హరియానా ప్రాంతానికి చండీఘర్‌కురవాణా సౌకర్యాలు గూడా లేవు. రహీతా మార్గాలు పంజాబీ భాష మాట్లాడే ప్రాంతాలలో గుండా వేయబడ్డాయి.

1961 జనాభా లెక్కలకాలంలో పంజాబీ భాష మాట్లాడే అనేకమంది మాతృభాష హిందీగా వున్నట్లు లెక్కలు తయారుచేశారు. వలసపోయి వారినిగూడా ముఖ్య వివాదాంశాలుగా తీసుకున్నారు. హరియానా ప్రాంత నాయకులు యెవరూ చండీఘర్ రాజధాని కావాలని కోరలేదు. హరియానాను ఢిల్లీ శాశ్వత రాజధానిగా వుండాలని కోరుకొనేవారు.

రోటక్‌నువారు తాత్కాలిక రాజధానిగా వుండాలని భావించారు. ఇప్పుడు హరియానా ప్రాంత నాయకులు యీ సరిహద్దు నిర్ణయానికి సంతోషం వెలిబుచ్చుతున్నారు. ఈ సమస్యపై నిర్ణయంచేసే ముందు అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరుపవలసియుండగా యిక్కడ ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

హరియానా ప్రాంత కార్యాచరణసంఘం, హరియానా నాయకులు ప్రభుత్వం పార్టీకి సహాయంగా వుంటున్నందుకు ప్రతీకారంగా చండీఘర్‌ను యిస్తున్నట్లు అనుమానించవలసి వస్తుంది.

హరియానా ప్రాంతంతో విశాల ఢిల్లీని యేర్పాటు చేయాలన్న వుద్దేశంతోనే కొంత మంది హరియానా ప్రాంత నాయకులు కాంగ్రెసులో చేరడానికి దరఖాస్తులు గూడా పెట్టుకున్నారు.

శ్రీ హంస్‌రాజ్ ఆమరణ నిరాహారదీక్ష ప్రయత్నం

రాజధాని సమస్యపై

చండీఘర్, జూన్ 9

పంజాబీసుబాలో చండీఘర్ పట్టణాన్ని కలుపకపోతే తాను సివిల్ సెక్రటేరియట్ భవనం ముందు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించుతానని పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ హంస్‌రాజ్‌శర్మ నేడు ప్రకటించారు.

ప్రధానికి, నందాకు, తదితర మంత్రులకు తీయన తన నూతనను తంతి ద్వారా తెలిపారు.

హిందీభాష మాట్లాడే హరియానా రాష్ట్రం అభివృద్ధిచెందడానికి చాలా అవకాశాలున్నాయనీ, అలాంటి అవకాశం పంజాబీ సుబాకు లేదని అయన తెలిపారు.

కొంతకాలంవరకూ చండీఘర్ ఉమ్మడి రాజధానిగా వుండవచ్చునని అన్నారు.

ప్రధాని పద్దకు హిమాచల ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుల రాయబారం

న్యూఢిల్లీ, జూన్ 9

బ్రాహ్మానంగర్‌తోసహా యువతహసిల్ మొత్తాన్ని హిమాచల ప్రదేశ్‌లో విలీనం చేయాలని, 40 మంది సభ్యులుగల హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుల ప్రతినిధి వర్గం, ప్రధానిని, కామరాజ్‌ను కలుసుకొని చెప్పింది.

ఈ ప్రతినిధివర్గం కేంద్రకమ్యూనికేషన్ల శాఖామంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాను గూడా కలుసుకొన్నది.

అస్సాం ప్రభుత్వంపై అదనంగా రు 12.14 కోట్ల భారం

రూపాయివిలువ తగ్గింపు ఫలితం

షిల్లాంగ్, జూన్ 9

రూపాయివిలువ తగ్గించిన ఫలితంగా 12.14 కోట్ల రూపాయల మేరకు అస్సాంపై అదనపు భారం మోపబడుతుందని అస్సాం ప్రణాళికా మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠీ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపుపై అయనే దిక్కడ పత్రికలవారితో వ్యాఖ్యానిస్తూ స్థానిక పరిశ్రమలకు ముడిసరుకులు దిగుమతి చేయించుకొనేందుకు పాలీనా 60 లక్షల రూపాయలు చెల్లించవలసి వుంటుందని ఆయన అన్నారు.

ప్రణాళిక బడ్జెట్టులో విదేశ మారక దిగుమతుల వ్యయం 1.14 కోట్లకు పెరుగుతుందని ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో విద్యుత్ పథకాలకు దిగుమతి చేసుకొన్న యంత్రాలకు చెల్లించవలసిన మొత్తంలో 10 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించవలసి వుంటుందని ఆయన అన్నారు.

ఇతర దిగుమతి వస్తువులకు, ఉపకార వేతనాలకు యింకొక 40 లక్షం రూపాయలు అదనంగా ఖర్చుపెట్టవలసి వుంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో దిగుమతుల ఖర్చు తగ్గించి ఎగుమతుల ఖర్చు హెచ్చుచేయాలని ఆయన అన్నారు.

పరిశ్రమలకు విఘాతం

అయితే రూపాయి విలువ తగ్గింపువల్ల భారతదేశంలో దిగుమతులపై ఆధారపడిన పరిశ్రమలు దెబ్బతింటాయని అన్నారు. పనంచాలా స్వల్పంగా ఎగుమతి చేస్తున్నామని అన్నారు.

ధాన్య సేకరణ

మిగులు ప్రాంతంలో నిల్వచేసివున్న ఆహార ధాన్యాలను, బియ్యాన్ని బదులు తీయడానికి పచ్చిపోసుపారంపంకి అస్సాం ప్రభుత్వం ధాన్యసేకరణ ఉద్యమాన్ని ప్రారంభించుతుందని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు.

మిగులు ప్రాంతాలనుండి యీ సంవత్సరం 25 కోట్ల మణుగుల ధాన్యాన్ని సేకరించాలని అనుకుంటున్నది.

ఉత్తరప్రదేశ్ ప్రణాళిక పరిశీలన

లక్నో, జూన్ 9

1966-67 వార్షిక బడ్జెట్టులో ప్రణాళిక ప్రణాళికేతర వస్తువులపై పన్నే రూపాయి విలువ తగ్గింపు ఫలితాలను, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ప్రభుత్వ బస్సు పెరగగలదని, కేంద్ర ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి నివేదించేందుకై ప్రభుత్వం లెక్కలను తయారు చేస్తుందని అన్నారు.

సాహసచర్యగా మిశ్రా అభిభాషణ

రాయపూర్, జూన్ 9

రూపాయి విలువ తగ్గింపు సాహసమైన చర్యయని, వాస్తవాన్ని అంగీకరించే చర్య అని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా అన్నారు.

రూపాయి విలువ తగ్గింపుపై శ్రీసుదర్శనం విమర్శ

నికింద్రాబాద్, జూన్ 9

రూపాయి విలువ తగ్గింపువల్ల దేశ ఆర్థిక సమస్యలన్నీ పరిష్కారం కావని శ్రీ మద్దిసుదర్శనం నేడిక్కడ ఒక పత్రికా ప్రకటన చేశారు.

శ్రీ సుదర్శనం ఆంధ్రదేశంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త. ఇటీవల వరకు ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల మండలి ఛైర్మన్ అధ్యక్షులుగా వున్నారు. రిజర్వు బ్యాంకు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు బ్యాంకుల డైరెక్టరు.

ఆయన తన ప్రకటనలో ఇలా తెలియజేశారు :

"రూపాయి విలువ తగ్గింపు, ఎగుమతులకు ప్రోత్సాహం యిస్తుందనటంలో సందేహం లేదు. అయితే ఉత్పత్తులు జరగడానికి దిగుమతులున్న పక్షం మాత్రమే ఎగుమతులు సాధ్యమవుతాయి. రూపాయి విలువ తగ్గింపు జరిగినప్పటినుంచి మనం దిగుమతి చేసుకొనే ముడిసరుకుల్లో, యంత్రాలు, విడిభాగాల వ్యయం పెరిగి ఉత్పత్తుల వ్యయం పెరుగుతుంది. దానివలన ప్రపంచ మార్కెట్‌లో మనపోటీసామర్థ్యం దెబ్బతింటుంది. అందువలన ముడిసరుకులు, యంత్రాలు, విడిభాగాలపై సుంకాన్ని రద్దు చేయడం అవసరం."

"అనేక పారిశ్రామిక సంస్థలు, ప్రాజెక్టులు స్థైర్యంగులో యంత్రాంగం కొరకు అర్థర్థపడ్డాయి. వాటి ప్రస్తుతం రూపాయలలో అధిక మొత్తాలు చెల్లించవలసి వస్తుంది. రూపాయి విలువ తగ్గింపు కారణంగా కొన్నింటిలో దిగుమతి సరుకులవ్యయం అత్యంత అధికమౌతానికి చేసుకున్నది."

"వాయిదాల పద్ధతిపై చెల్లించే దిగుమతి యంత్రాల సమస్య భారత ప్రభుత్వం పరిశీలించవలసిన ముఖ్యవిషయం. దిగుమతి యంత్రాలకు అధిక దిగుమతి, క్రమబద్ధమైన సుంకాన్ని యిప్పటికే చెల్లించాడు. యంత్రాంగ వ్యయాన్ని తిరిగి చెల్లించడం ప్రస్తుతం చాలాకష్టమైనది. ప్రస్తుతం వాటి రూపాయలలో అధికంగా చెల్లించవలసిన కారణంగా, తిరిగిచెల్లించడం అసంభవం సాధ్యంకాదు. యిదేసమయంలో యిప్పటికే సుంకాలకు తక్కువ దిగుమతి సుంకాల ఉపయోగం లేకుండాపోయింది" అని ఆయన తెలియజేశారు.

12 వ తేదీన విజయవాడ అగ్నిబాధితుల సభ

హనుమంతరాయ గ్రంథాలయంలో

విజయవాడ, జూన్ 10

ఈనెల 12 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు హనుమంతరాయ గ్రంథాలయంలో విజయవాడ అగ్నిబాధితుల, పేద ప్రజల సమావేశం జరుగుతుంది.

ఈ సమావేశానికి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు అధ్యక్షత వహిస్తారు. కార్మిక సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు సమావేశాన్ని ప్రారంభిస్తారు.

ఈ సమావేశంలో విజయవాడలోని విజయ థియేటర్‌లో అగ్నిబాధితుల సమస్యలను గురించి చర్చిస్తారు.

నాటో మంత్రుల సమావేశంలో కుమ్ములాట

పశ్చిమ జర్మనీలో ఫ్రెంచి సైన్యాల స్థితిగతులపై చర్చ

బ్రసెల్స్, జూన్ 8

పశ్చిమ జర్మనీలో వున్న ఫ్రెంచిసైన్యాల భవిష్యత్ పాత్రపై పారిస్‌లో జరుగుతున్న నాటో శాశ్వత దేశాల సమితి సమావేశంలో చర్చలు జరగడానికి అంగీకరించినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. ఇంతవరకూ యీ విషయంపై ప్రతిష్టంభన జరిగిన విషయం పాఠకులకు విదితమే.

రెండు రోజులపాటు యిక్కడ జరిగిన నాటో దేశాల మంత్రిత్వశాఖల సమితి సమావేశంలో నాటోకూటమి వ్యవస్థనుండి తాను ఉపసంహరించుకుంటున్నానని ఫ్రాన్సు చేసిన నిర్ణయంపై చర్చలు జరిగాయి.

ఈ కూటమిలోవున్న 14 రాష్ట్రాలు తయారుచేసిన ఒక రాజీ తీర్మానాన్ని ఫ్రాన్సు విదేశాంగమంత్రి మూరిస్, హాల్‌డి, మూర్విల్లి అంగీకరించారు.

ఈ సూత్రాన్నుండి మూడు పదాలను తొలగించాలని మూర్విల్లి పట్టుబట్టిన విషయాన్ని తొలిగించారు. ఫలితంగా ఈ మూర్విల్లి సూత్రాన్ని అంగీకరించారు.

నాటోకూటమి దేశాల సైన్యంతో పశ్చిమ జర్మనీలోవున్న ఫ్రాన్సు సైన్యాలు సహకరించే సమస్యను, అత్యవసర పరిస్థితిలో సైన్యాధికారులను సంబంధించినంత తత్వసమస్యలను యీ చర్చలో చేర్చాలన్న భాగంలోని అత్యవసర పరిస్థితిలో అన్న మాటలను తొలగించాలని మూర్విల్లి పట్టుబట్టారు.

అన్ని ముఖ్యమైన పరిస్థితుల్లో సైన్య సహకారాలు, అధికారాలపై జరిగే చర్చలతో యీ మినహాయింపులవల్ల విఘాతం కలుగగూడదని స్పష్టంచేసిన 14 నాటో దేశాలు యీ డిమాండ్‌ను అంగీకరించాయి.

ఇందులు ఫ్రెంచి విదేశాంగ మంత్రి అత్యంతరం చెప్పలేదు.

సంయుక్త ప్రకటన

యూరప్‌లోని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలన్నదే నాటో దేశాల లక్ష్యమని, నాటోదేశాల మంత్రులు సంయుక్త ప్రకటన ద్వారా తెలియచేశారు.

మలేసియాతో రాజీకి సుకర్నో అమోదం

అనవసరం

ఆదమ్ మాలిక్ ప్రకటన

జకార్తా, జూన్ 8

మలేషియాపట్ల ఇండోనేషియా అనుసరిస్తున్న శత్రుత్వ విధానాన్ని త్వరితగతిని అంతమొందించేందుకు ఇండోనేషియా మధ్యస్థం వర్తకుల గైకొంటున్నది. మలేషియాతో సమన్వయం చేసుకొనడానికి అధ్యక్షుడుసుకర్నో అమోదముద్ర అవసరంలేదని, విదేశాంగ మంత్రి సంతకంచాలునని ఆ దేశవిదేశాంగ మంత్రి ఆదమ్ మాలిక్ అన్నారు.

మలేషియా ఉపప్రధాని టుంకు అబ్దుల్ రజాక్, ఇండోనేషియా విదేశాంగమంత్రి ఆదమ్ మాలిక్‌తో గత వారం బ్యాంకాక్‌లో సమావేశం జరిపి రూపొందించిన శాంతి ప్రతిపాదనలను సుకర్నో ఇంకా అమోదించవలసివుంది.

అయితే మలేషియా గుర్తింపుకు సంబంధించినంతవరకూ కొంత వ్యవధి అవసరమని ఆసియాపారిశ్రామిక పత్రికావిలేకరులతో మధ్యటిక్కా తెలిపారు.

ఇండోనేషియా ఇటీవల సింగపూర్‌పు గుర్తింపుపరం వాణిజ్య అవసరమని ఇండోనేషియా నేషనల్ పార్టీ ప్రధాన చైర్మన్ హార్టీ ప్రకటించారు.

మలేషియాతో శాంతి కృషిని ఇండోనేషియా వాణిజ్య ఫెడరేషన్ సమర్థించినప్పటికీ, దోర్నియా దీవి ప్రజల స్వయం నిర్ణయ హక్కును ఇప్పటికీ బలపరచాలని పేర్కొన్నది.

ఇది ఇలా వుండగా బోర్నియో సరిహద్దుల్లో సేనలను తనికీచేయడానికి 'మలేషియా అనువేత; సైనిక కమాండ్ ఉప సైన్యాధికారి జనరల్ అబ్దుల్ హారిస్ నాసిషన్ త్వరలోనే బెళ్ళనున్నారని జకార్తా తేదీన నేడు ప్రకటించింది. ఇతనితోపాటుగా మెరైన్ సైనికదళానికి పోలీసు వైమానిక దళానికి చెందిన సీనియర్ అధికారులు సైతం వెళుతున్నారు.

నాలుగురోజుల పర్యటనను నేడిక్కడ రానున్న పాక్ విదేశాంగ మంత్రి భుట్టోతో జరిగే సంభాషణలో మలేషియా విషయం ప్రస్తావనకు రావచ్చునని భావించబడుతున్నది. పాక్ - ఇండోనేషియా మధ్య సంబంధాలను పటిష్టం చేయడం గురించి తాము చర్చలు జరుపగలమని అబ్దుల్ మాలిక్ చెప్పారు. భారతదేశంతో సంబంధాలను గురించి అడిగిన దానికి సమాధానం చెపుతూ "బాలాదూరున్నాయి" అని అన్నారు.

లండన్‌లో ఇండోనేషియా రాయబారిని తిరిగి నియమించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు చెప్పారు.

నుక్రుమాపై అరెస్టు వారంటు

లక్రా, జూన్ 8

పదవి నుండి అధ్యక్షులు కార్టరు క్వామే నుక్రుమాపై పదవి ప్రభుత్వ అధ్యక్షత నడుపరించి అంతర్జాతీయ పోలీసుసంస్థ అన్ని దేశాలకు అరెస్టు వారంటు జారీచేసింది నేటిరాత్రి యిక్కడ పోలీసు గజెట్‌లో ప్రకటించారు.

గత పిబ్రవరిలో కార్టరు చుట్టూ విదేశ పర్యటనకు వెళ్ళిన సమయంలో అయనను తొలగించబడ్డాక నవనుంచి తొలగించిన విషయం పాఠకులకు విదితమే. కానుక్రుమా ప్రస్తుతం గినీలో వున్నారు.

మార్క్సిసుపార్టీ పొలిట్ బ్యూరో సమావేశాలు

రాజకీయ, నిర్మాణంపై

ఇ.యం.ఎస్., జ్యోతిబాసు సమిష్టినివేదిక సమర్పణ

తెనాలి, జూన్ 9

నిన్న ఇక్కడ ప్రారంభమైన మార్క్సిసు కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరోసమావేశంలో ఎజెండా గురించి, నివేదికలను తయారు చేయడం గురించి చర్చించారు.

ఈ సమావేశానికి మొత్తం 9 మంది పొలిట్‌బ్యూరో సభ్యులతో పాటు, శ్రీయుతులు యస్, వై. కొల్లాప్పన్, రవి నిజ్జార్, నంబూరి ప్రసాదరావుతో పాటు 7 గురు ప్రత్యేక ఆహ్వానం

విజయం పొందిన విద్యార్థులకు

Lex

మోహన్ షూ కంపెనీ (రిజిస్టర్డు)
గాంధీనగరం విజయవాడ-3

ఆంధ్రయూనివర్శిటీపరీక్షాఫలితాలు

వాల్తేరు, జూన్ 10

1966 మార్చిలో జరిగిన ఆంధ్ర యూనివర్శిటీ ప్రీ యూనివర్శిటీ పరీక్షఫలితాలను నేడిక్కడ ప్రకటించారు

స్టూడెంట్సు అకాడమీ

గోపాలరెడ్డి రోడ్డు * విజయవాడ-2

బి. ఎ., పి. యు. సి., S S. L. C. మెట్రిక్

పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును

ఇంగ్లీషు మీడియం

మెట్రిక్ కలదు

లేబరేటరీ, హాస్టలు వసతులు గలవు

తె. రామకోటేశ్వరరావు M.A.

ప్రిన్సిపాల్

రవి ట్యుటోరియల్ ఇనిస్టిట్యూట్

చిలకలూరిపేట

స్థాపితం: 1960

పి. యు. సి; యస్. యస్. యల్. సి, మెట్రిక్

తరగతులకు శిక్షణ ఇవ్వబడును.

మేనేజరు:

జి. మురహరిరావు.

జె. బి. ట్యుటోరియల్ కాలేజి

[పోస్టల్ ట్యూషన్ సెక్షన్]

5/11 ఉల్లితోటవీధి :: రాజమండ్రి

ఆంధ్రా మెట్రిక్, పి. యు. సి. డిగ్రీ క్లాసులకు పోస్టుద్వారా ట్యూషన్ ఇవ్వబడును

వివరములకు 20 పైసల పోస్టల్ స్టాంపులు పంపండి

జె. బ్రహ్మానందం, M, A., F. R. E. S,

ప్రిన్సిపాల్.

విద్యాసదన్ ట్యుటోరియల్

కొత్తపేట, విజయాటాకీస్ సమీపమున. గుంటూరు-1

మెట్రిక్, జూనియర్ మెట్రిక్, పి. యు. సి.

7 వ ఫారము, యస్. యస్. యల్. సి. తరగతులకు

కోచింగ్. లేబరేటరీ హాస్టలు వసతిగలదు

రిజల్టు 80% పైన. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి

పి. రావు M. A, LL. B.

ప్రిన్సిపాల్.

ఉత్తమ శిక్షణ! అత్యుత్తమ ఫలితాలు!!

రవీంద్ర ట్యుటోరియల్ కాలేజి

నరసింహారావుపేట - ఏలూరు

పునఃప్రారంభము: 1-6-1966

మెట్రిక్ | పి. యు. సి.
7 వ ఫారము | యస్. యస్. యల్. సి.

రిటైర్డు హెడ్మాస్టర్లు, కాలేజి లెక్చరర్లుతో ఆదర్శవంతముగా నడుపబడుచున్న సంస్థ

మా గతఫలితాలే మా శిక్షణా ప్రాశస్త్యాన్ని చెబుతాయి.

తక్కువఖర్చుతో అన్ని వసతులుగల హాస్టలు

పూర్తి వివరములుగల ప్రాస్పెక్టసుకు వ్రాయండి!!

జయంతి

ట్యుటోరియల్ కాలేజి

నెం. 48 హారిస్‌రోడ్, పురుసైపేట, మద్రాసు-2.

Grams: JAYC OLLEGE. Phone: 84773

జయంతి కాలేజీలో జయం నిశ్చయం

గత సెషన్లలో అతులిత ఫలితం

అనేకమంది డిస్టింక్షనులతో ఉత్తీర్ణులు

మద్రాసు, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయముల ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ. ఈ కాలేజీ ప్రొఫెసర్లు- అనేక సంవత్సరాల అనుభవంతో

అరిలేరిన అధ్యాపకులు. మాటలు వేదాలు: ఈ విద్యాపీఠము

విద్యార్థుల కల్పతరువు వినరా ఆంధ్రా!

ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి సులక్షణమైన శిక్షణ:

(i) Pre-University (ii) First M.B.B.S. (iii) B.Sc.

సరళ యంత్రసాధన రసాయన సంపత్తిగల లేబొరేటరీ

స్వగృహాలతో సాటిగా సర్వ సౌకర్యాలుగల హాస్టలు

1966 సెప్టెంబరు పరీక్షలకు

6-6-66 నుండి క్లాసులు ప్రారంభం

"శ్రమపడి చేయదగదెట్టి కార్యంబు"

వెంటనే దరఖాస్తు పంపండి

50 నయాపైసల పోస్టు టిక్కు పంపినవారికి కాలేజిని గూర్చిన సంపూర్ణ వివరములుగల ప్రాస్పెక్టస్ పంపబడును.

జయంతి లక్ష్మీనారాయణ, ఎం.ఏ., ప్రిన్సిపాల్.

ప్రథమ శ్రేణి

1 6 125 43 53 83 91
208 45 472 824 25 44 77 80
910 36 39 40 44 51 59 99
1038 79 85 86 88 112 207
444 45 61 67 76 77 90 93 94
97 523 72 83 88 93 609 16 19 20
21 22 25 30 33 35 41 43 44 50
723 76 83 99 857 908 14 20 26 56
2011 45 50 52 63 64 157 203
44 308 553 56
3012 49 266 71 93 347 50
61 86 450 537 47 57 68 656 57 59
78 730 843 58 70 85 925 71
86 96
4010 16 35 51 66 72 176 214
24 53 68 73 81 407 37 33 753
61 67 832 57 71 81 915 18 22
30 47 43 49 51
5018 128 47 54 69 71 73 246
66 451 81 519 42 53 59 73 79 93
623 50 93 704 22 49 96
814 56 916 80 81 85 939
92 98 99
6001 05 155 64 65 70
74 233 36 63 76 83 313
733 40 41 62 814 37 63
72 76 91 95 900 05 07
62 66 70
7041 57 59 107 09 21 35 41
73 208 09 10 23 35 50 57 60 66
67 71 74 78 86 87 89 360 402
523 54 61 88 89 773 83 83 825
29 32
8051 62 82 93 84 103 09 11
19 25 42 63 93 211 64 65 334
427 678 79 80 87 701 32 38
9312 83 449 57 92 529 40 69
73 75 80 84 652 88 95 96 789
90 98 887 933 60 80
10013 29 33 34 52 61 68 82
101 02 13 19 235 61 66 67 353
65 69 405 09 24 28 665 739
41 44 45 61 70 71 805 51 74
86 95
11159 65 74 73 92 204 22 52
67 89 302 12 14 404 59 63 83
505 58 80 647 739 41 44 45 47
50 956 72 74 93
12022 68 69 72 80 248 77 80
94 300 11 14 19 20 26 30 411
17 19 40 66 655 63 80 82 83
864 900 94
13024 50 52 61 67 72 74 84
128 49 93 230 41 88 302 33 35
61 497 529 42
14003 13 33 70 71 72 73 139
44 716 35 61 76 805 12 21 50
58 61 62 66 935 52 69 95 99
15003 06 03 09 14 145 56 61
74 202 11 16 17 42747 53 55 69
75 95 98 99 502 05 03 10 14 to
19 22 23 24 26 28 30 32 33 34
35 36 38 39 41 44 45 46 48 49
53 56 57 61 62 65 70 72 73 75
77 84 89 90 95 96 98 99 600 01
03 04 06 07 08 11 13 17 19 20
22 24 28 29 32 34 35 37 38 39
43 44 48 49 51 53 62 63 70
72 75 77 79 80 83 84 90 91
95 99 702 03 04 07 08 09 10 12
13 16 17 18 20 26 27 30 31 35
46 48 54 57 58 60 61 64 65 66
70 72 75 76 77 78 80 83 86 87
91 92 807 08 09 33 34 41 42
43 66 71 75 77 83 90 92
97 902 10 13 25 29 32 35 42 50
51 53 59 64 66 67 72 74 77 81
82 86 87 83 96
16000 03 16 18 21 23 38 42
48 57 70 72 74 75 78 83 84 95
158 71 77 80 81 82 89 202 03
09 10 12 13 16 22 23 24 25 25
32 33 34 499 504 12 38 66 610
36 773 818 33 38 51 60 64 77
80 92 96 901 32 33 34 42 45 47
53 60 61 63 64 68 72 75
17135 71 80 238 305 78 429
44 73 519 37 53 79 903 13
86 99
18001 02 10 12 13 283 93 97
311 16 33 40 44 93 432 37 53 71
77 96 93 99 513 22 23 31 32 37
38 40 41 99 697 701 96 813
900 71
19025 478 85 96 511 30 63 72
90 600 02 16 17 41 42 50
90 941
20252 358 391 393 423 429
430 37

ద్వితీయ శ్రేణి

39 96 112 20 59 62 76 212 32
33 65 93 304 09 484 502 829
41 54 9 28 37 42 57 85 87 92 98
1002 05 15 22 25 46 57 71 75
82 83 84 87 90 91 92 94 97 104
08 18 95 99 227 435 39 43 89
505 09 28 33 39 51 54 58 69 74
75 79 80 92 602 15 18 23 26 36
37 45 46 47 51 52 74 711 15 18
20 21 27 78 807 08 26 49 70
907 35 51 52 63 64 69 75 88
2007 16 25 62 68 73 78 112
37 38 70 83 97 212 21 29 51 55
72 79 80 84 90 97 98 306 17 19
20 440 47 58 87 526 46 78 78
85 970 83
3001 03 09 31 45 54 72 79 80
83 264 75 94 328 34 35 436 41
43 75 94 536 42 59 61 64 76
633 39 79 81 84 85 90 722 845
89 900 34 41 55 84 88
4031 40 67 69 73 75 84 130
40 48 65 91 207 34 70 96 390
405 18 42 54 76 94 531 35 757
63 72 73 84 809 23 24 30 45 49
51 52 54 66 76 82 95 903 04 19
20 27 28 29 31 33 35 41 75 79
5003 33 92 98 123 38 42 49
61 70 74 245 64 71 72 437 88
511 17 29 52 81 611 32 34 44 48
57 61 66 86 87 98 702 03 26
29 77 81 819 21 28 33 37 47 78
83 92 902 03 05 07 18 23 25
23 38 40 53 59 64 65 70 71 72
73 82 83 84 87 90 93 95 97
6002 72 143 60 63 68 71 78 210
31 37 42 44 54 55 70 301 04 05
19 58 62 74 93 411 13 38
713 29 75 76 79 810 13 29 45
51 67 79 80 89 92 94 923
57 60 65 67 71
7047 75 82 96 93 105 33 47
48 200 14 28 37 52 54 65 79
302 24 90 400 21 24 25 43 79
91 504 19 52 55 68 83 87 90
757 64 72 77 86 87 817 22
23 24 27 33 34 35 44 47 53 56
8060 86 87 93 102 45 201 71 91
95 97 314 43 66 70 85 99 412 13
14 35 42 43 80 82 641 69 81 86
730 35 45 56 805 17 43 55 95
902
9253 56 69 94 300 03 09 15
28 30 36 47 66 67 70 74 75 77 80
81 82 92 434 73 553 70 76 77
606 03 16 73 757 92 97 939
10022 53 54 63 65 87 95 103
07 23 87 207 31 54 55 62 68
69 82 327 50 64 418 20 21 25
49 51 83 94 703 19 63 72 817
25 81 83 87 93 903
11031 170 71 87 83 94 205 17
30 31 33 50 55 308 18 31
36 42 49 67 85 410 16
30 44 62 77 83 93 500
01 29 30 31 34 37 43 45 47
49 53 62 64 65 68 70 82 645 57
65 73 79 717 22 25 34 45 53 86
803 977 80 92
12000 26 34 43 49 79 82 130
44 241 42 43 45 46 51 63 78 81
88 93 96 309 12 16 17 18 22 24
33 38 68 88 93 502 15 18 20 22
523 26 39 65 83 603 39 53 79
83 837 99 923 31 37 39 67 77
13025 31 36 37 59 60 61 70
127 29 33 40 42 45 65 200 24 42
63 73 91 305 15 20 25 32 42
62 74 416 17 71 85 530 40 41
43 91 95 97 643
14027 46 74 83 104 41 63 211
395 409 727 38 80 801 07 09 52
57 64 71 93 904 09 20 33 46
51 60 90 93
15011 93 111 19 91 94 99
209 403 11 28 33 43 54 56 60
65 74 95 509 11 75 83 85 88 92
612 47 700 05 11 14 33 33 43 44
52 55 62 63 83 90 802 05 06 15
21 29 38 45 46 52 64 69 74 80
91 95 901 04 06 07 09 11 12
30 34 49 54 60 62 69 70 73 77
